# కూకట్‌పల్లిలో బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి..



మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న బీజేపీ నేతలు

**మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఆ పార్టీ జిల్లా నాయకులు**

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 14 : కూకట్‌పల్లికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు ఆ పార్టీలను వీడుతూ బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికల వేళ పార్టీలు మారడం సహజమే కానీ.. ఆయా పార్టీలకు చెందిన సీనియర్ నేతలంతా బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు స్వచ్ఛందంగా మద్దతు పలుకుతూ అనుచరులతో కలిసి గులాబీ జెండాను ఎత్తుకుంటున్నారు. వరుసగా సీనియర్ నేతలంతా పార్టీని వీడుతుండటంతో కాంగ్రెస్, బీజేపీ, జనసేన అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. మంగళవారం మంత్రి కేటీఆర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో బీజేపీ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రటరీ అన్వర్, సెక్రటరీ దేవేందర్, అర్బత్, నియామత్, ఫరీద్, ఫతేనగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఇబ్రహీంలతో పాటు వందమంది కాంగ్రెస్, బీజేపీ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి సాధించిందని.. పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలున్నారు.

# సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేశాం

**డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్**


తార్నాక లంబాడీ బస్తీలో ప్రచారం చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 14 : సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశామని, ఎక్కడ ఏ సమస్య ఉన్నా పరిష్కరించామన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని మెట్టుగూడ డివిజన్ తార్నాక లంబాడీ బస్తీలో ప్రచారం చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ... సికింద్రాబాద్ ప్రజల ఆదరణ చూస్తుంటే మరో మారు గులాబీ జెండా ఎగరడం ఖాయమని, అలాగే సీఎం కేసీఆర్ హ్యాటిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, పద్మారావుగౌడ్ తనయులు కిశోర్‌గౌడ్, కిరణ్‌గౌడ్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం


మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన అమీర్‌పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

**మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం, నవంబర్ 14: మహేశ్వరంలో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేదని, సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం అమీర్‌పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు 16 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి మూడోసారి అధికారంలోకి రానుందని చెప్పారు. నియోజక వర్గంలో వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఆమె వివరించారు. పార్టీలో చేరిన వారు నర్సింహ, రాజు, ప్రవీణ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరిగౌడ్, ఎంపీటీసీ రాయప్ప, ఉపసర్పంచ్ నర్సింగ్ పటేల్, ఎంపీటీసీ విజయ్ కుమార్, హర్షగూడ ఎంపీటీసీ రవినాయక్, నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్, దేవారాం పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టాలి


- సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- పార్టీ నేతలకు బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత దిశానిర్దేశం


కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపి సత్కరిస్తున్న నియోజకవర్గానికి చెందిన ప్రజలు తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 14 : పోలింగ్ సమీపిస్తుండటంతో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారం, అర్థంలేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాల కుట్రలు, కుతంత్రాలను బీఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం కార్ఖానాలోని క్యాంపు కార్యాలయంలో పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలతో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత సమావేశమయ్యారు. ఎన్నికల ఇన్‌చార్జి ఎంఎన్ శ్రీనివాస్‌తో కలిసి పార్టీ నాయకులు, శ్రేణులకు పలు సూచనలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ పార్టీ విజయానికి బాటలు వేయాలని లాస్యనందిత పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసీఆర్ సుపరిపాలనలో కంటోన్మెంట్ ప్రగతిపథంలో దూసుకెళ్తుందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే విజయం సాధిస్తుందన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న నేతృత్వంలో కోట్లాది నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తయ్యాయని లాప్యనందిత స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బోర్డు మాజీ సభ్యులు లోక్‌నాథం, మార్కెట్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు శ్రీరాములు, రంగా రవీందర్‌గుప్తా, అనిల్ పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో చేరికల జోరు

జీడిమెట్ల, నవంబర్ 14 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో చేరికల జోరు కొనసాగుతున్నది. మంగళవారం ఇతర పార్టీల నుంచి 550 మంది నాయకులు, యువకులు, మహిళలు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సూరారం డివిజన్ న్యూ శివాలయనగర్‌లో జై హనుమాన్ యూత్ సభ్యులతో పాటు 200 మంది యువకులు, మహిళలు, హనుమాన్ నగర్‌కు చెందిన అవినాష్, హరీశ్ ఆధ్వర్యంలో 200 మంది, రంగారెడ్డినగర్ డివిజన్ గిరినగర్ నుంచి 50 మంది, జగద్గిరిగుట్టలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్వీ కో ఆర్డినేటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో 100 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, ప్రధాన కార్యదర్శి సిద్దిక్, నాయకులు మహేశ్వర్ రెడ్డి, తారాబాయ్, గోపాల్ నాయక్, సహెనాజ్ బేగం, కవిత పాల్గొన్నారు.


బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

# అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కే ఓటేయండి


బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, నవంబర్ 14 : నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌కే ఓటేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేయడానికి మనమంతా కృషి చేయాలన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని శాస్త్రీపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎండీ ముఖ్రిమ్ ఖాన్, సీనియర్ నాయకులు అహ్మద్ పటేల్, అషీఫ్, అమర్, ముర్తాజ్ భాయ్, తదితరుల ఆధ్వర్యంలో ఆయాకాలనీలకు చెందిన 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆయా కాలనీల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ, మిషన్ భగీరథ ద్వారా మంచి నీళ్లు తదితర కనీస సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఈ సారి మరింతమంది అర్హులకు డబుల్ ఇంఇస్తామని చెప్పారు. నగరం నుంచి స్వాగతం పలికే శాస్త్రీపురం (శివరాంపల్లి ) ప్రధాన రహదారుల విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

# సంక్షేమాన్ని చూసి ఆదరిస్తున్నారు..


ప్రచారంలో భాగంగా డోలు వాయిస్తున్న ముఠా గోపాల్

కవాడిగూడ, నవంబర్ 14: నియోజకవర్గంలోని ఏ బస్తీ, ఏ కాలనీకి వెళ్లినా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేస్తున్నారని, కారు గుర్తుకే తమ ఓటు అని ప్రజలు హామీ ఇస్తున్నారని ముషీరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్ పేర్కొన్నారు. భోలక్‌పూర్ డివిజన్‌లో ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లను కోరారు. మంగళవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని బడీ మసీద్, దేవీచౌక్, బంగ్లాదేశ్, సుప్రీం హోటల్, ఇందిరానగర్, మహాత్మానగర్ తదితర బస్తీల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జయసింహ, కార్పొరేటర్ మహ్మద్ గౌసొద్దీన్ తహ, డివిజన్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి పరశురామ్, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర సీనియర్ నాయకుడు షరీఫొద్దీన్‌లతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు రామారావు, ఎ.శంకర్ గౌడ్, రవీంద్ర కోక, భోలక్‌పూర్ మాజీ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ అలీ, మక్బూల్, ప్రభాకర్, రహీం, జునేద్ బాగ్దాది, హాజీ పాషా, చాంద్ పాషా, లోకేశ్ కుమార్, జబ్బార్, నవీన్‌కుమార్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.